Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, సెప్టెంబరు 22, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## 11, 12 తరగతుల్లో నైపుణ్యాధారిత బోధన

::: కేంద్ర విద్యాశాఖ

మంత్రి ధర్మేంద్ర ప్రధాన్



చెన్నై: జాతీయ విద్యా విధానం-2020 సిఫారసు మేరకు 11, 12వ తరగతుల్లో నైపుణ్య ఆధారిత పాఠ్యాంశాలను చేర్చే విషయం పరిశీలిస్తున్నట్లు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెల్లడించారు. మద్రాస్ ఐఐటీలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఒక సర్టిఫికెట్ లేదా డిగ్రీకే విద్యా విధానం పరిమితం కారాదని, విద్యార్థులను పోటీకి అనుగుణంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అన్నారు.

# జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత

- దేశవ్యాప్తంగా అభివృద్ధి ఇక వేగవంతం
- స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం
- పేదలు, మధ్య తరగతి సహా అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి
- దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాలి
- దేశ ప్రజలకు ప్రధాని మోదీ పిలుపు
- పౌరులకు 'డబుల్ బొనాంజా' ఇచ్చామని స్పష్టీకరణ



న్యూఢిల్లీ: తదుపరి తరం వస్తు సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణలతో దేశవ్యాప్తంగా అభివృద్ధి వేగం పుంజుకోనుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. 'ఆత్మనిర్భర్ భారత్' సాధన దిశగా ఇది అతిపెద్ద, కీలకమైన అడుగు అని అభివర్ణించారు. దేశ సౌభాగ్యం కోసం స్వదేశీ ఉత్పత్తులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచే అమల్లోకి రాబోతున్నాయని, నిత్యావసరాల ధరలు తగ్గుతాయని, పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. నవరాత్రులను పురస్కరించుకొని ప్రధాని మోదీ ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 'స్వదేశీ' ఉద్యమం దేశ స్వాతంత్ర్య పోరాటానికి కొత్త శక్తిని ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులు ఉపయోగించుకుంటే దేశ ఆర్థిక ప్రగతికి నూతన బలం చేకూరుతుందని వెల్లడించారు. దేశంలో ప్రతి ఇంటినీ స్వదేశీకి ప్రతీకగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి దుకాణాన్నీ స్వదేశీ వస్తువులతో అలంకరించాలని పిలుపునిచ్చారు. రూ.12 లక్షల దాకా ఆదాయంపై ఇప్పటికే పన్ను మినహాయింపు ఇచ్చామని, ఇప్పుడు జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చామని, ఈ రెండూ దేశ పౌరులకు 'డబుల్ బోనాంజా' అని స్పష్టంచేశారు. దీనివల్ల ఖర్చులు తగ్గి, డబ్బులు ఆదా చేయడం పెరుగుతుందని, తద్వారా ప్రజలు వారి కలలు నిజం చేసుకోవడానికి అవకాశం దక్కుతుందని వ్యాఖ్యానించారు. రెండు కీలక నిర్ణయాల వల్ల ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతాయని వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

**నాగరిక్ దేవో భవ**

"మన దేశం స్వావలంబన సాధించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలి. పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రాష్ట్రాలు కల్పించాలి. తయారీ రంగాన్ని మరింతగా ప్రోత్సహించాలి. ప్రజలు 'మేన్ ఇన్ ఇండియా' ఉత్పత్తులు విస్తృతంగా ఉపయోగించాలి. స్వదేశీ ఉత్పతుల కొనుగోలు, విక్రయం మన ధ్యేయం కావాలి. మన దేశంలో తయారైన వస్తువులు, సరుకులే వాడుకుంటున్నామని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకోవాలి. అప్పుడు మన దేశం ప్రగతి పథంలో పరుగులు తీస్తుంది. నాగరిక్ దేవో భవ(ప్రజలే దేవుళ్లు) అనేదే మా విధానం. ప్రజలకు మేలు చేయాలన్న తలంపుతోనే జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఈ నిర్ణయంతో కీలకమైన నిత్యావసర వస్తువులు, సేవల ధరలు తగ్గుతాయి. నిర్మాణం, ఆరోగ్య రంగంలోనూ ఖర్చులు తగ్గిపోతాయి. సోమవారం నుంచి 'జీఎస్టీ సేవింగ్స్ ఫెస్టివల్'

(మిగతా 2వ పేజీలో)



## సొంతూళ్లకు పయనమైన హైదరాబాద్‌వాసులు

- 7,754 ప్రత్యేక బస్సులు నడపనున్న ఆర్టీసీ
- హైదరాబాద్ నుంచి వందకు పైగా ప్రత్యేక రైళ్లు
- వారం రోజుల పాటు కొనసాగనున్న రద్దీ

హైదరాబాద్: దసరా రద్దీ మొదలైంది. విద్యాసంస్థలు సెలవులు ప్రకటించడంతో నగర వాసులు సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో నగరం నుంచి వివిధ ప్రాంతాలకు బయలుదేరే బస్సులు, రైళ్లలో ఆదివారం ప్రయాణికుల రద్దీ పెరిగింది. మరో వారం రోజుల పాటు ప్రయాణికుల రద్దీ కొనసాగనుంది. ఆర్టీసీ బస్సులు, రైళ్లతో పాటు ప్రైవేట్ బస్సులు, సొంత వాహనాల్లోనూ జనం పల్లెబాట పట్టారు. ప్రయాణికుల రద్దీకనుగుణంగా ఈసారి ఆర్టీసీ 7754 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ప్రణాళికలు రూపొందించింది. మరోవైపు సికింద్రాబాద్ నుంచి వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికుల డిమాండ్ మేరకు 100 రైళ్లను అదనంగా నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీ మేరకు అదనపు కోచ్‌లను ఏర్పాటు చేసి బెర్తుల సంఖ్యను పెంచనున్నట్లు అధికారులు తెలిపారు. రెగ్యులర్ రైళ్లన్నింటిలోనూ ఇప్పటికే వెయిటింగ్ లిస్ట్ వందల్లోకి చేరింది. దసరా, దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి వంటి

(మిగతా 2వ పేజీలో)



## రాష్ట్రమంతా సౌభాగ్యంగా ఉండాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- హనుమకొండ వేయిస్తంభాల గుడివద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుక
- బతుకమ్మలను ఎత్తుకున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క

## 'హెచ్1బీ'ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించండి

ప్రధాని మోదీకి

ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి





## 25న అల్పపీడనం

- తదుపరి 24 గంటల్లో బలపడి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం
- రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు



## ఎవరి జాగీరు కాదు.. ఆంక్షలు పెడితే మళ్లీ వస్తా: కవిత

సిద్ధిపేట రూరల్: 'ఇది నా జన్మభూమి. భవిష్యత్తులో ఇదే నా కర్మ భూమి కావొచ్చు. ఇక్కడి నుంచే కేసీఆర్ భూకంపం పుట్టించారు. నామీద రాజకీయంగా ఆంక్షలు పెడితే ఏమీ జరగదు. కుట్రులు చేసిన వారిని వదలను' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. సిద్ధిపేట జిల్లాలోని కేసీఆర్ స్వగ్రామమైన చింతమడకలో ఆదివారం సాయంత్రం జరిగిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చింతమడక అంటే చరిత్ర సృష్టించిన గ్రామమని.. ఇక్కడి ముద్దు బిడ్డ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించారని అన్నారు. తాను చాలా ఏళ్లు ఇక్కడికి రాలేదని, గత ఏడాది పరిస్థితి వేరేలా ఉండిందని చెప్పారు. కానీ ఈ ఏడాది ప్రత్యేక పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రజలు తనను అక్కున చేర్చుకున్నారని అన్నారు. ఇక్కడికి రావాలన్నా.. ఆంక్షలు ఉన్నాయని, అయితే ఏఊరు ఎవరి జాగీరు కాదని స్పష్టం చేశారు. రాజకీయంగా ఆంక్షలు పెడితే చింతమడకకు మళ్లీ మళ్లీ వస్తా, అలాగే సిద్ధిపేటకూ వస్తానని అన్నారు. 'చంద్రునికి



## రాష్ట్రానికి మరో 2 వందేభారత్ రైళ్లు

- చర్లపల్లి-నాందేడ్, నాంపల్లి-పుణె మధ్య సర్వీసులు
- మంజూరు చేసిన రైల్వే బోర్డు..త్వరలో ప్రారంభం

వాయిస్ టుడే

సోమవారం,
సెప్టెంబరు 22, 2025

# జీఎస్టీ సంస్కరణలతో ఆత్మనిర్భరత



ప్రారంభం కానుంది. ప్రతి కుటుంబానికీ సంతోషం తీసుకొస్తుంది. ఆత్మనిర్భర్ భారత్ కోసం ఈ నవరాత్రుల్లో తొలి రోజు దేశం కీలకమైన అడుగు వేయబోతోంది. మీకు ఇష్టమైన వస్తువులు తక్కువ ధరకే కొనుక్కోవచ్చు. పేదలు, మధ్య తరగతి, యువత, రైతులు, మహిళలు, వ్యాపారులు, దుకాణదారులు.. ఇలా అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతారు. దేశంలో సులభతర వాణిజ్యం ఊపందుకుంటుంది. భారీగా పెట్టుబడులు వస్తాయి" అని మోదీ చెప్పారు.

**బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు..**

"2017లో జీఎస్టీ సంస్కరణలు ఆరంభించాం. చరిత్ర లిఖించడానికి అప్పుడే అడుగు పడింది. ఒకే దేశం%-%ఒకే పన్ను అనే స్వప్నాన్ని జీఎస్టీ నిజం చేసింది. గతంలో రకరకాల పన్నులు, సుంకాల వల్ల వ్యాపారులకు, వినియోగదారులకు ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవి. పన్నుల భారాన్ని వ్యాపారులు జనంపైనే వేసేవారు. జీఎస్టీతో ఆ కష్టాలకు చరమగీతం పాడేశాం. 2014లో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఓ విదేశీ పత్రికలో వార్త చదివా.

బెంగళూరు నుంచి 570 కిలోమీటర్ల దూరంలోని హైదరాబాద్‌కు సరుకులు చేరవేయడం ఓ కంపెనీకి పెద్ద సవాలుగా మారిందని అందులో రాశారు. పలు రకాల పన్నులు చెల్లించాల్సి వస్తోందని పేర్కొన్నారు. దానికి బదులు తొలుత యూరప్‌కు, అక్కడి నుంచి హైదరాబాద్‌కు చేర్చడమే సులభమని ప్రస్తావించారు. అందుకే పన్నులపరంగా అవరోధాలు తొలగించాలని నిర్ణయించాం. అన్ని రాష్ట్రాలు, భాగస్వామ్య పక్షాలతో చర్చించి, జీఎస్టీని తీసుకొచ్చాం" అని ప్రధాన మంత్రి 'మోదీ వివరించారు.

**ఇకనుంచి 5, 18% శ్లాబ్‌లే..**

'సంస్కరణలతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్‌ఎంఈ) సైతం ప్రయోజనం పొందుతాయి. మేన్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు పూర్వ వైభవం తీసుకురావాలని ఎంఎస్‌ఎంఈలను కోరుతున్నా. స్వావలంబన భారత్ నిర్మాణంలో ఎంఎస్‌ఎంఈలదే కీలక పాత్ర. సాధ్యమైనంత ఎక్కువగా మన దేశంలోనే వస్తువులు ఉత్పత్తి చేయాలి. మనం ఉపయోగించుకుంటున్న వస్తువు ఎక్కడ తయారైందో ప్రజలు తెలుసుకోవాలి.

# సొంతూళ్లకు పయనమైన హైదరాబాద్‌వాసులు



వరుస పండుల సీజన్ దృష్ట్యా రైళ్లకు భారీ డిమాండ్ నెలకొంది. ఫిబ్రవరి వరకు పలు రైళ్లలో 150 నుంచి 200 వరకు వెయిటింగ్ లిస్ట్ దర్శనమివ్వడం గమనార్హం.

**నగర శివార్ల నుంచే..**

బతుకమ్మ, దసరా పండుగల రద్దీని దృష్టిలో ఉంచుకొని 7,754 ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ చర్యలు చేపట్టింది. సుమారు 377 స్పెషల్ సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా. ఈ మేరకు నగర శివార్ల నుంచే ప్రత్యేక బస్సులను నడపనున్నారు. ఉప్పల్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, సాగర్‌రింగ్ రోడ్డు, మెహిదీపట్నం, ఆరాంఘర్, తదితర ప్రాంతాల నుంచి బస్సులు బయలుదేరనున్నాయి. మరోవైపు హాస్టళ్లలో ఉండే విద్యార్థులు సొంత ఊళ్లకు వెళ్లేందుకు వీలుగా బస్సులను నేరుగా హాస్టళ్ల నుంచి ఆయా జిల్లా కేంద్రాలకు నడిపేందుకు కూడా అధికారులు ఏర్పాట్లు చేశారు. దసరా ప్రత్యేక బస్సుల్లో 25 శాతం నుంచి 50 శాతం వరకు అదనపు చార్జీలు విధించనున్నారు. అన్ని రెగ్యులర్ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళా ప్రయాణికులకు యథావిధిగా ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

**చర్లపల్లి నుంచే ఎక్కువ రైళ్లు..**

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనుల దృష్ట్యా పలు రెగ్యులర్ రైళ్లతో పాటు ప్రత్యేక సర్వీసులను చర్లపల్లి నుంచి నడిపేందుకు దక్షిణమధ్య రైల్వే ఇప్పటికే చర్యలు చేపట్టింది. ఇవి కాకుండా యథావిధిగా సికింద్రాబాద్ స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే రైళ్ల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రయాణికుల రద్దీని నియంత్రించేందుకు జీఆర్పీ, ఆర్పీఎఫ్ సిబ్బందిని అదనంగా ఏర్పాటు చేశారు. సాధారణ బోగీల్లో బయలుదేరే ప్రయాణికులు టికెట్‌ల కోసం పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా యూటీఎస్ మొబైల్ యాప్ సదుపాయాన్ని స్టేషన్‌లోని వివిధ చోట్ల అందుబాటులో ఉంచారు. అధికారులు ఎంపిక చేసిన కొంతమంది సిబ్బంది మొబైల్ స్కానర్లు కలిగిన జాకెట్‌లను ధరించి ప్రయాణికుల వద్దకు వచ్చేవిధంగా ఏర్పాటు చేశారు. దీంతో టికెట్ కౌంటర్‌ల వద్ద క్యూలైన్‌లలో పడిగాపులు కాయాల్సిన అవసరం ఉండదని దక్షిణమధ్య రైల్వే సీపీఆర్వో శ్రీధర్ తెలిపారు.

# రాష్ట్రానికి మరో రెండు వందేభారత్ రైళ్లు

## చర్లపల్లి-నాందేడ్, నాంపల్లి-పుణె మధ్య సర్వీసులు.. మంజూరు చేసిన రైల్వే బోర్డు..త్వరలో ప్రారంభం



హైదరాబాద్: రాష్ట్రానికి మరో రెండు వందేభారత్ రైళ్లు మంజూరయ్యాయి. ఇవి త్వరలోనే పట్టాలెక్కనున్నాయి. నాంపల్లి%-% పుణె నగరాల మధ్య ఇటీవలే ప్రతిపాదించిన వందేభారత్ రైలును తాజాగా మంజూరు చేసిన రైల్వే బోర్డు, చర్లపల్లి%-%నాందేడ్ మధ్య కూడా కొత్త సర్వీసు నడిపేందుకు పచ్చజెండా ఊపింది. నాందేడ్, పుణె నగరాలకు హైదరాబాద్ నుంచి కొత్తగా రెండు వందేభారత్ రైళ్లు నడవబోతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ మీదుగా ఐదు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. కొత్తగా చేరే రెండుతో ఆ సంఖ్య ఏడుకు పెరుగుతుంది. హైదరాబాద్ నుంచి విశాఖపట్నంకు రెండు, తిరుపతి, బెంగళూరు, నాగపూర్‌లకు ఒకటి చొప్పున వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి.

**అనూహ్యంగా నాందేడ్‌కు...**

ఇప్పటి వరకు హైదరాబాద్ నుంచి 600 కి.మీ., అంతకుమించిన దూరం ఉన్న ప్రాంతాలకు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. కానీ, నగరం నుంచి కేవలం 281 కి.మీ. దూరంలోనే ఉన్న నాందేడ్‌కు అనూహ్యంగా వందేభారత్ రైలు మంజూరు కావటం విశేషం. దీర్ఘకాల ప్రతిపాదన అంటూ లేకుండా ఉన్నట్టుండి ఇది మంజూరైంది. మహారాష్ట్రలో ఉన్నా, నాందేడ్ ప్రజలు వివిధ అవసరాలకు ఎక్కువగా హైదరాబాద్‌కే వస్తారు. అక్కడి వ్యాపారులకు తెలంగాణతో వాణిజ్య సంబంధాలు కూడా ఎక్కువ. అందుకే హైదరాబాద్%-%నాందేడ్ మధ్య సాధారణ రైళ్లు, బస్సులు అధికం. దీనికితోడు అదే మార్గంలో ఉన్న నిజామాబాద్ పట్టణం నుంచి హైదరాబాద్‌కు వచ్చే వారి సంఖ్య చాలా ఎక్కువ. రాష్ట్రంలో మరే పట్టణానికి లేనన్ని రాజధాని కేటగిరీ బస్సు సర్వీసులు నిజామాబాద్‌కే తిరుగుతుంటాయి. నిజామాబాద్ నుంచి నిత్యం విమానాశ్రయానికి కూడా బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వందేభారత్ రైలు నడిపితే నిజామాబాద్, దాని పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని రైల్వే శాఖ భావించింది. ఇక ఇదే మార్గంలో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరకు హైదరాబాద్ నుంచి వెళ్లేవారి సంఖ్య చాలా ఎక్కువ. దీంతో నాందేడ్ వాసులకు హైదరాబాద్‌తో ఉన్న లావాదేవీల బంధం, నిజామాబాద్, బాసర ప్రాంతాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని అనూహ్యంగా ఈ రైలు సర్వీసును మంజూరు చేశారు. నగర శివారులోని చర్లపల్లి టెర్మినల్ నుంచి ఈ సర్వీసు నడవనుంది. కేవలం నాలుగు గంటల లోపే అది గమ్యం చేరుతుంది. దీంతో అవసరమైతే రోజుకు రెండు ట్రిప్పులు కూడా తిరిగే వీలుంటుంది. ప్రస్తుతానికి ఒక ట్రిప్పుతోనే సరిపెట్టనున్నారు. ఇక హైదరాబాద్%-%పుణె నగరాల మధ్య ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఈ రెండు నగరాల మధ్య 17 రైళ్లు నడుస్తుండటం విశేషం. వీటిల్లో నాలుగు రైళ్లు ప్రతిరోజూ తిరుగుతుండగా, శతాబ్ది సర్వీసు వారంలో ఆరు రోజులు తిరుగుతోంది. రెండు రైళ్లు వారంలో మూడు రోజులు, రెండు రైళ్లు రెండు రోజులు, 8 రైళ్లు వారంలో ఒక రోజు చొప్పున తిరుగుతున్నాయి. ఇప్పుడు వీటికి అదనంగా వందేభారత్ కూడా జతకూడనుంది. రెండు నగరాల మధ్య 592 కి.మీ. దూరం ఉంది. సాధారణ రైళ్లు గమ్యం చేరేందుకు 11 గంటల నుంచి 13 గంటల సమయం తీసుకుంటున్నాయి. శతాబ్ది రైలు 8.30 గంటలు, దురొంతో 8.45 గంటల సమయం తీసుకుంటున్నాయి. ఈ నిడివిని నాంపల్లి స్టేషన్ నుంచి బయలుదేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 8 గంటల్లో చేరుకోనుంది.



ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ విజ్ఞప్తి

# 'హెచ్1బీ'ని యుద్ధప్రాతిపదికన పరిష్కరించండి

హైదరాబాద్: హెచ్1బీ వీసాల వార్షిక రుసుమును లక్ష డాలర్ల (రూ. 88 లక్షలు)కు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 'ఎక్స్' వేదికగా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ట్రంప్ నిర్ణయం అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్న తెలుగు టెక్ నిపుణులు సహా అక్కడి భారతీయ వృత్తి నిపుణులపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత్%-%అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాల చరిత్రలో ఇలాంటి చర్యలు ఆమోదయోగ్యం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు దశాబ్దాలుగా తోడ్పడుతున్న భారతీయ టెక్ నిపుణుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించకపోతే భారతీయ నిపుణులు ఊహించని కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.



# రాష్ట్రమంతా సౌభాగ్యంగా ఉండాలి

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**హనుమకొండ వేయిస్తంభాల గుడివద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుక**

**బతుకమ్మలను ఎత్తుకున్న మంత్రులు కొండా సురేఖ, సీతక్క**

వరంగల్ : హనుమకొండ వేయి స్తంభాల ఆలయం వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు. అధికారికంగా వేడుకలను ప్రారంభించిన భట్టి.. ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కాళోజీ కళాక్షేత్రంలో తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కాకతీయ నృత్య నాటకోత్సవాల్లో పాల్గొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మపై రూపొందించిన నృత్య నాటకాన్ని తిలకించారు.వేయి స్తంభాల గుడి వద్ద భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ అలేఖ్య పుంజాల తదితరులు పాల్గొన్నారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క ఎంపీ కావ్య, మేయర్ గుండు సుధారాణి బతుకమ్మలు ఎత్తుకొని పాటలు పాడారు.



# 25న అల్పపీడనం

## తదుపరి 24 గంటల్లో బలపడి తూర్పు మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం

## రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు

హైదరాబాద్: తూర్పు మధ్య బంగాళాఖాతం..దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో ఈ నెల 25న అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇది క్రమంగా బలపడి 24 గంటల తర్వాత పశ్చిమ వాయవ్య దిశలో కదిలి.. పశ్చిమ మధ్య బంగాళాఖాతం, దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో వాయుగుండంగా మారొచ్చు. ఇది దక్షిణ ఒడిశా, ఉత్త రాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27వ తేదీ ఉదయంకల్లా తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ వెల్ల డించింది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం దక్షిణ మహారాష్ట్ర తీరం వరకు కొనసా గుతుంది. ఈశాన్య ఉత్తరప్రదేశ్, సమీప బిహార్ ప్రాంతంలో ఉపరితల చక్రవాత ఆవర్తనం పశ్చిమ విదర్భ వరకు కొనసా గుతుంది. వీటి ప్రభావంతో రానున్న రెండ్రోజులు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

**25 శాతం అధిక వర్షపాతం**

ప్రస్తుత నైరుతి రుతుపవనాల సీజన్ సంతృప్తికర వర్షాలనే నమోదు చేసింది. నైరుతి సీజన్‌లో ఈనెల 21వ తేదీ నాటికి 69.78 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 87.44 సెంటీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ వర్షపాతం కంటే 25% అధికంగా నమోదైనట్టు రాష్ట్ర ప్రణాళిక శాఖ గణాంకాలు చెబుతున్నాయి.

- నైరుతి సీజన్‌లో ఇప్పటివరకు మెదక్, నాగర్‌కర్నూల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా, 18 జిల్లాల్లో అధిక వర్షపాతం, 11 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది.
- మండలాల వారీగా పరిశీలిస్తే... 103 మండలాల్లో అత్యధిక వర్షపాతం, 272 మండలాల్లో అధిక వర్షపాతం, 2,333 మండలాల్లో సాధారణ వర్షపాతం, 13 మండలాల్లో మాత్రం లోటు వర్షపాతం నమోదైంది.

ప్రస్తుతం నైరుతి రుతుపవనాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే పంజాబ్, రాజస్తాన్ రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల్లో రుతుపవనాల ఉపసంహరణ పూర్తయ్యింది. ఈ సమయంలో రుతుపవనాల కదలికలు చురుకుగా ఉండడంతో వానలు సైతం భారీగా నమోదయ్యే అవకాశముంది. ఈ నెల 25న తూర్పుమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండడంతో రాష్ట్రంలోనూ భారీ వర్షాల నమోదుకు అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించింది.

# శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం

తాడేపల్లి హనుమత్ ప్రసాద్

**ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం**

**ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం**



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయ దశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ డిబి రావు గారు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి శ్రీ తాడేపల్లి హనుమత్ ప్రసాద్ గారు ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925 లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంభవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా, నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా,సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు.

1. కుటుంబ విలువలు కాపాడాలి.
2. స్వదేశీ వస్తువులను వాడాలి. 3. పర్యావరణ పరిరక్షణ.
4. పౌర విధులకు కట్టుబడటం.
5. సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూముల కూల్చి వేతలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం దేవేందర్ నగర్ సర్వే నంబర్ 307 స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థకు కేటాయించిన 329,342,307, ప్రభుత్వ భూముల కూల్చి వేతలపై మండిపడ్డ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబ్జాదారులను ప్రోత్సహించింది గత ప్రభుత్వ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.గతంలో ఓ ఆర్ ఐ తో సహా ముగ్గురు వీఆర్ఏలు సస్పెండ్ అయిన సంగతి సస్పెండ్ అయిన ఆర్ ఐ సుమారు 70 కోట్ల వరకు లంచాలు తీసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై అప్పటి కలెక్టర్ అమోయ్ కుమార్ స్పందించి సస్పెండ్ చేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కబ్జాలపూర్ నియోజకవర్గం చేసింది టిఆర్ఎస్ పార్టీ నాయకులు,వారి అనుచరులు. నియోజకవర్గంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం అవ్వడానికి కారణం అప్పటి బిఆర్ఎస్ పార్టీ నాయకులే.పది సంవత్సరాలు అధికారంలో ఉండి అధికార దుర్వినియోగం చేసింది అధికారులను అడ్డుపెట్టుకొని భూ కబ్జా దారులను ప్రోత్సహించింది బిఆర్ఎస్ పార్టీ నాయకులే.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుంది. మా ప్రభుత్వం పేదల పక్షాన సంక్షేమ పథకాల పైన అభివృద్ధి కార్యక్రమాల పైన పనిచేస్తుంది.భూ కబ్జా దారులను ప్రోత్సహించేది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదు కాంగ్రెస్ పార్టీ నాయకుల పాత్ర ఎవరిదైనా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మండిపడ్డారు.ప్రోత్సహిస్తున్నటువంటి వారిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలి. పేద ప్రజల నుండి కోట్లాది రూపాలు దండుకుంది బిఆర్ఎస్ పార్టీ పెద్ద నాయకులు వారి అనుచరులు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ఇన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయి అంటే వాటి వెనుక ఉన్న ఎంతటి వారినైనా సరే వదిలేది లేదని మండిపడ్డారు.పేద ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకునేది లేదని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పేద ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు.

## అధికారులు కూల్చడం - కబ్జాదారులు కట్టించడం

**శాశ్వత పరిష్కారం చూపాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్21(వాయిస్ టుడే): గాజులరామారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 307 నేడు చేపట్టినటువంటి కూల్చివేతలు, గతంలో కూడా జరిగాయని అప్పుడే కఠినమైన చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు మోసపోయే వాళ్ళు కాదని, అధికారులు కేవలం కూల్చివేతలతోనే ఆపకుండా దానికి సహకరించినటువంటి అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, కబ్జాదారులను, రాజకీయ నాయకులను కూడా గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మరోసారి ఆ కబ్జాలు జరగవని నేడు జరిగిన కూల్చివేతల సందర్భంగా ప్రకటనలో పేర్కొన్నారు. కబ్జాదారులకు కూల్చివేతలు నేడు జరుగుతాయని తెలిసి జాగ్రత్త పడటం వల్ల కొన్ని గదులలో అప్పటికప్పుడు ఆ గదిలో ఓనర్లను లేక కొంతమంది ప్రజలను ఉంచారని ఇదంతా ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఈ కూల్చివేతలు కొన్ని సర్వేనెంబర్లోకి పరిమితం కాకుండా గాజులరామారంలోని సర్వే నెంబర్ 326, 329, 342 లలో కూడా పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం జరిగిన కూల్చివేతలు పోలిస్తే ఆ కూల్చివేతల నిర్మాణాలు సక్రమమై దాని తర్వాత నిర్మించిన గదులను మాత్రమే నేలమట్టం చేశారని, ఇంత జరిగినా కూడా కబ్జాదారులు కబ్జాలు చేయకుండా మానేస్తారని సిపిఐ గా మాత్రం భావించట్లేదని ముందుగా అక్కడ కరెంటు స్తంభాలు ఏర్పాటు కావడానికి, ఎలక్ట్రిక్ మీటర్లు అమర్చడానికి కారణమైనటువంటి విద్యుత్ అధికారులను, ఇంటి నెంబర్లు కేటాయించిన మున్సిపల్ అధికారులను, ఇన్ని నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసినటువంటి రెవెన్యూ అధికారులను, ఎస్ ఎఫ్ సి అధికారులను ఉద్యోగాల నుండి డిస్మిస్ చేసి వారిపైన అవినీతి నిరోధక శాఖ ద్వారా నివేదికను తెప్పించుకోవాలని, అదేవిధంగా ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులను కబ్జాదారుల నుండి వసూలుచేసి ప్రజలకు తిరిగి ఇచ్చి వరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నేడు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాజధాని చండీగఢ్ లో ఉన్నందువల్ల బాధితులకు సానుభూతిని తెలియజేస్తూ జాతీయ మహాసభల అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎలాంటి రాజకీయాలకు తలొగ్గకుండా చర్యలు చెప్పట్టాలని కోరారు.

## కానిస్టేబుల్ ఉద్యోగాన్ని వదిలి పీహెచ్ఎ పట్టా సాధించిన నాగేశ్వర్రావు





నాచారం (వాయిస్ టుడే): రమావత్ నాగేశ్వర్ రావు ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్ఎ డాక్టరేట్ను పొందారు. ఈ మేరకు ఓయూ ప్రభుత్వ పాలనా శాస్త్రం ప్రొఫెసర్ డి. లలిత్ కుమార్ పర్యవేక్షణలో ' పాలసీస్ ఆండ్ ప్రోగ్రామ్స్ ఫర్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏ స్టడీ ఆఫ్ ఆంబ్రెల్లా స్కీం(ట్రైబల్ ఎడ్యుకేషన్) ఇన్ తెలంగాణ స్టేట్ - అనే అంశంపై సమగ్రమైన పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్, నెల్లికల్ తండా ఎర్రచెరువు గ్రామానికి చెందిన రమావత్ దేవా, మంగమ్మల కుమారుడు నాగేశ్వర్రావు. నిజాం కళాశాలలో డిగ్రీ చదువుతున్న క్రమంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైనారు. కానీ ఉన్నత చదువుపై ఉన్న మక్కువతో ఉద్యోగానికి రాజీనామా చేసి పీజీ, పీహెచ్ఎ పూర్తి చేశాడు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి

**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు..

# వచ్చేనెల 4న హైదరాబాద్‌కులో అచ్యుత గోపి లైవ్ కాన్సర్ట్

**హైదరాబాద్‌లో వెల్లివిరియనున్న ఆధ్యాత్మిక శోభ**

హైదరాబాద్, సెప్టెంబర్ 21 : ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, గాయని అచ్యుత గోపి లైవ్ కాన్సర్ట్ లో పాల్గొననున్నారు వచ్చే నెల 4 తేదీన హైదరాబాద్ గచ్చిబౌలిలోని బౌల్డర్ హిల్స్ లో జరిగే "అచ్యుత గోపి లైవ్ స్పిరిచ్యువల్ కాన్సర్ట్" ఆధ్యాత్మిక కార్యక్రమం లో అచ్యుత గోపి తన గాణామృతంతో ప్రేక్షకులను ఆధ్యాత్మికత భావన తో మంత్రముగ్ధులను చేయనున్నారు. అచ్యుత గోపి భారతదేశ యాత్ర సందర్భంగా తన అమృతగానంతో అక్టోబర్ 4న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో జరిగే కార్యక్రమంలో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ ఈవెంట్ ఆధ్యాత్మికత, సంగీతం కలగలిసిన మరో మరపురాని అనుభవాన్ని అందించనుంది. అక్టోబర్ 4న జరిగే ఈ కాన్సర్ట్ టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటో యాప్ లో అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా చల్‌మన్ వృందావన్ సంస్థ ఆధ్వర్యంలో రాధాకృష్ణ అకేషన్స్ సహకారంతో ఆదివారం నోవోటెల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అచ్యుత గోపి వర్చువల్‌గా హాజరయ్యారు. ఈ సమావేశంలో అచ్యుత గోపి మాట్లాడుతూ.. భగవద్గీత, భాగవతం, భారత సంప్రదాయం, సంస్కృతి గొప్పదనం గురించి వివరించారు.




తెలంగాణకు వచ్చేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నానని తెలిపారు. చల్మన్ వృందావన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. కృష్ణుడు ఎంచుకున్న ప్రజల మధ్య జీవిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తన జీవితంలోకి వెలుగులు తెచ్చిన కృష్ణ, గోవింద అంటే ఎప్పటికీ తనకు అపార భక్తిభావం ఉందని చెప్పారు. తెలుగు రాష్ట్రాల ప్రజల్లో భక్తిభావం వెల్లివిరుస్తుందని, హైదరాబాద్లో కార్యక్రమం చేయడానికి ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. రాధాకృష్ణుల జీవితంలోని గొప్ప విషయాలు, సందేశాలను అచ్యుత గోపి వివరించారు. మీరూ ఈ ఆధ్యాత్మిక యాత్రలో భాగం అవ్వాలంటే వెంటనే టికెట్లు డిస్ట్రిక్ట్ బై జొమాటో లో బుక్ చేసేయండి. ఈ కార్యక్రమంలో చల్‌మన్ వృందావన్ సంస్థ స్థాపకురాలు రీతు భగవాన్, తదితరులు పాల్గొన్నారు.




## దేవి శరన్నవరాత్రి వేడుకల్లో డీజేను బ్యాన్ చేయాలి

**బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు**

హైదరాబాద్, సెప్టెంబర్ 21: మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా ఈవెంట్ల పేరుతో దేవీ నవరాత్రి వేడుకల్లో పాశ్చాత్య సాంస్కృతిని, డిజె సాంగ్ లతో అశ్లీల నృత్యాలను చేస్తున్నారని బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఆర్ లక్ష్మణ్ రావు పేర్కొన్నారు. ఆదివారం కాచిగూడ లోని బజరంగ్ సేన కార్యాలయంలో ఎం. మనోజ్ కుమార్ నరేష్ కుమార్ లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈవెంట్లలో హిందూ యేతర వ్యక్తులు చొరబడి మన సంస్కృతిని నాశనం చేస్తున్నారని అన్నారు. అందువల్ల దసరా వేడుకల్లో డీజే ను నిషేధించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో జరిగే ఈవెంట్లకు డీజేల పర్మిషన్ ఇవ్వవద్దని ఆయన కోరారు. ఈవెంట్లలో హిందువులే ఉండేలా చూడాలని, ఇతర మతస్తులను వేడుకల్లో పాల్గొనకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. గతంలో ఇతర మతస్తులు హిందూ వేడుకల్లో వేడుకల్లో పాల్గొనడంతో పలు గొడవలు జరిగాయని ఆయన తెలిపారు. టెక్నిక్స్ నుంచి బౌన్సర్స్ వరకు అందరూ హిందువులే ఉండేలా చూడాలని, ఈవెంట్‌కు హాజరయ్యే మహిళలతో సహా ప్రతి ఒక్కరిని చెక్ చేసి పంపించాలని అన్నారు. రాత్రి 12 గంటలలోపు వేడుకలు పూర్తయ్యేలా చూడాలని వారు పోలీస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.



## ఫాక్స్ సాగర్ నాలా రిటర్నింగ్ వాల్ నిర్మాణపనులను చేపట్టాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు వినతి**

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): 132 - జీడిమెట్ల డివిజన్"షాంగ్రిల్లా విల్లాస్" వాసులు పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఫాక్స్ సాగర్ రిటర్నింగ్ వాల్ పాక్షికంగా దెబ్బతిందని, వెంటనే రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్ల గుండా వెళ్లే నాలాలకు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను చేపట్టి ముంపు ప్రాంతాల సమస్యను తగ్గించామని, రాబోయే రోజుల్లో కూడా ఇంకా ఎక్కడైనా రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులు మిగిలిపోయి ఉంటే వాటిని చేపట్టి ముంపు రహిత ప్రాంతంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే పాక్షికంగా దెబ్బతిన్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో షాంగ్రిల్లా విల్లాస్ సొసైటీ సభ్యులు డాక్టర్ భార్గవ్ నారాయణ, చంద్రశేఖర్, హన్మంత్ రావు, శ్రీనివాస్, రాజు, రవి, మాధవ్, మధన్ తదితరులు పాల్గొన్నారు.



## భూ కబ్జాదారులను ప్రేరేపించింది బిఆర్ఎస్ నాయకులు: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్, మితుల నగర్, నర్సింహ నగర్, గాలిపోచమ్మ బస్తిలో ఉదయం హైడ్రా అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరిగింది. ఈ సందర్భంగా లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి ఆ ప్రాంతానికి చేరుకొని భూ కబ్జాదారుల చేతుల్లో మోసపోయిన పేద ప్రజలతో మాట్లాడడం జరిగింది..

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. నేను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఇక్కడ స్వచ్ఛమైన ప్రకృతి వైపరీత్యం కనపడేది, అలా క్రమానుగుణంగా భూ కబ్జాదారుల పోకడల వల్ల పేద ప్రజలు మోసపోయారని వాపోయారు.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దూరదృష్టితో భూ కబ్జాదారుల నుండి పేద ప్రజలను రక్షించడం కోసం, భూ కబ్జాదారుల ఆగడాలను ఆపడం కోసం హైడ్రా తీసుకురావడం జరిగిందన్నారు. డూప్లికేట్ పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చి ఎకరాల కొద్దీ స్థలాలు కబ్జాచేసిన భూ బకాసురుల బద్దం పట్టేందుకే హైడ్రా వచ్చిందన్నారు. గూడు కోసం గుప్పెడు కష్టం చేసి, పుస్తె మట్టెలు అమ్ముకొని భూ కబ్జాదారుల చేతుల్లో మోసపోయిన ప్రజల బాధను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాసితులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# కామాక్షిపురం ప్లే గ్రౌండ్ విద్యార్థులు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో రాణించారు

హైద్రాబాద్: సెప్టెంబరు 21బీ( వాయిస్ టూ డే) : జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 21, 2025 ఆదివారం నాడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని లాండ్ స్కేప్ గార్డెన్‌లో కరాటే బెల్ట్ పరీక్ష నిర్వహించబడింది. సెన్సే రాపోలు సుదర్శన్ మరియు మాస్టర్ బి. విశ్వనాథం , కోచ్ నవీన్ నాయక్ మార్గదర్శకత్వంలో కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లోని మా విద్యార్థులు కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లో విజయవంతంగా ఉత్తీర్ణులయ్యారని ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము. ముఖ్యంగా, యు శ్రీకాంత్, S/o యు బాలకృష్ణ ఇంటర్నేషనల్ బ్లాక్ బెల్ట్ 2వ డాన్ గెలిచాడు. ఉదయ్ శ్రీ మరియు రక్షిత్ లకు బ్రౌన్ బెల్ట్‌లో డిప్లొమాలు లభించాయి. కోచ్ నవీన్ నాయక్ తల్లిదండ్రుల నిరంతర మద్దతుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నేటి ప్రపంచంలో కరాటే యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ విలువైన కళారూపాన్ని నేర్చుకోవాలని ఆయన ప్రతి ఒక్కరినీ ప్రోత్సహించారు. కరాటే ఆత్మరక్షణను నేర్పించడమే కాకుండా క్రమశిక్షణ, నైతిక విలువలు, ఫిట్‌నెస్ మరియు మొత్తం



శ్రేయస్సును కూడా పెంపొందిస్తుంది. గత 12 సంవత్సరాలుగా, కోచ్ నవీన్ నాయక్ కామాక్షిపురం ప్లే గ్రౌండ్‌లో అన్ని వయసుల వ్యక్తులకు ఉచిత కరాటే శిక్షణను అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కరాటే ప్రయోజనాలను ఉపయోగించుకోవాలని మేము ప్రతి ఒక్కరినీ ఆహ్వానిస్తున్నాము.



## అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ..

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): 132 జీడిమెట్ల డివిజన్ బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని, బీరప్ప నగర్ లో మౌలిక వసతుల కల్పనకు గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా బీరప్ప నగర్ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మహిళా నాయకురాలు అరుణా రెడ్డి, నూతన అధ్యక్షులు సంతోష్, ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, కోశాధికారి మధు, ఉపాధ్యక్షులు వెంకటేష్, ఆర్గనైజర్ నరేందర్, సభ్యులు రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## ఉస్మానియా విశ్వవిద్యాలయంలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

హైదరాబాద్: సెప్టెంబర్ 21బీ( వాయిస్ టూ డే): ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్, సెప్టెంబర్ 20న ఓ.యూ.క్యాంపస్‌లోని సి.ఎఫ్.ఆర్. డి. భవనంలోని ఈ-క్లాస్‌రూమ్‌లో అసెన్సస్ కోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఈ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఏం.ఎస్.సి. (గణితం) విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ డ్రైవ్‌ను ఓ.యూ. హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ చరణ్ హెచ్.సి.డి. సి. కోఆర్డినేటర్ డాక్టర్ యు. సూర్యవల్లి, అసెన్సస్ డైరెక్టర్ మరియు హెచ్.ఆర్. అధికారులతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రొఫెసర్ జి. విజయ చరణ్ ప్రసంగిస్తూ, నేటి డైనమిక్ కార్పొరేట్ ప్రపంచంలో అవసరమైన ఖచ్చితత్వం మరియు తార్కిక ఆలోచన యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. ముఖ్యంగా పరిశ్రమలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలోకి అడుగుపెడుతున్నందున, డిజిటల్ ప్రపంచానికి వినూత్న పరిష్కారాలను రూపొందించడానికి ఆమె విద్యార్థులను ప్రేరేపించింది.

విద్యావేత్తల నుండి కార్పొరేట్ రంగానికి సజావుగా మారేలా సముచిత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని డాక్టర్ యు. సూర్యవల్లి విద్యార్థులకు సూచించారు. నియామక ప్రక్రియలో ప్రీ-ప్లేస్‌మెంట్ టాక్, రాత పరీక్ష మరియు సాంకేతిక ఇంటర్వ్యూలు ఉన్నాయి. షార్ట్‌లిస్ట్ చేయబడిన విద్యార్థులకు కంపెనీ వారి ఎంపిక గురించి తెలియజేస్తుంది.



## రుద్రారంలో ఘనంగా ఎంగిలి పూవుల బతుకమ్మ పండుగ

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో రుద్రారంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు పాల్గొన్నారు. మొదటి రోజు ఎంగిలి పూవు బతుకమ్మ సందర్భంగా వివిధ కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆటపాట సంస్కృతి సాంప్రదాయ ప్రతీక బతుకమ్మ మొదటి రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ఎంగిలి పూవుల బతుకమ్మకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. తెలంగాణలో మహిళలందరూ పూలతో మాత్రమే జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా తెలంగాణ ప్రభుత్వానికి దక్కింది అన్నారు.



## కుమార్తె పెళ్లి పత్రిక పై మంత్రి శ్రీధర్ బాబు ఫోటోతో అభిమానం చాటుకున్న షేక్ వలి హైదర్

నాచారం (వాయిస్ టుడే): నాచారం బాబా నగర్ కు వాసి షేక్ వలి హైదర్ ఈనెల 27న జరగనున్న తన కుమార్తె అసరా బేగం వివాహం శుభలేఖ పై తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఫోటోను ముద్రించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈనెల 27న మౌలాలి ఎస్పీ నగర్ లో నిర్వహించే వివాహ కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు హాజరై తన కుమార్తెను ఆశీర్వదించాలని కోరారు.



## గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: తొలి మలి దశ ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప గాంధేయవాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే జిఎంఆర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాలపాటు అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. జాతికి వారు చేసిన సేవలను భవిష్యత్తు తరాలకు అందించాలన్న సమన్నత లక్ష్యంతో పటాన్చెరులో ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అదృష్టం తనకు దక్కిందన్నారు. బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వంగరి అశోక్ , కంకర సీనయ్య, వెంకటేష్, రుద్రారం శంకర్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి రఘురాములు, ధర్మచంధ్, పశుపతి, గీతా వెంకట్, మధు, లక్ష్మణ్, కృష్ణ, వర ప్రసాద్, రాములు, పట్టణ నాయకులు, కార్యకర్తలు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.



## భారతి నగర్ డివిజన్‌లో ఎంగిలి పూవు బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జీ కాలనీ సొసైటీ ఆఫీసు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. మొదటి రోజు ఎంగిలి పూవుల బతుకమ్మ సందర్భంగా కాలనీ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన కార్పొరేటర్ ఈ వేడుకల్లో భాగమయ్యారు. తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో ఎంగిలి పూవు బతుకమ్మకు ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. తెలంగాణలో మహిళలందరూ పూలతో మాత్రమే జరుపుకునే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా చేసి, రాష్ట్ర గౌరవంగా నిలిపిన ఘనత గతంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వానికి దక్కింది అని గుర్తు చేశారు. ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈరోజు భారతి నగర్ డివిజన్‌లో బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి.

## బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న ఏనుగుల తిరుపతి



కంటోన్మెంట్: సెప్టెంబర్ 21 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో మొదటిరోజు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి పాల్గొని ఆడపడుచులను ఆనందపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకునే బతుకమ్మ పండగ అని అన్నారు బతుకమ్మ ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో పాడిపంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రమేష్, హర్జిత్ సింగ్,సాయి ముదిరాజ్,సాయి చరణ్ మరియు కాలనీ పెద్దలు ఏగుర్ల మల్లేశ్,రాజు ముదిరాజ్ ,బాలరాజు,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపైనే వదిలేసిన చెట్ల కొమ్మలు



నాచారం (వాయిస్ టుడే): తార్నాక మున్సిఫల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కాలనీ, బస్తీ అంతర్గత రోడ్లపై ఎక్కడ చూసినా నరికి పారేసిన చెట్ల కొమ్మలే దర్శనం ఇస్తున్నాయి. లాలాపేట ఇందిరానగర్ బి కాలనీలో గత వారం రోజుల క్రితం జీహెచ్ఎంసీ హర్టికల్చర్ అధికారులు ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలను, విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేయించారు. అయితే ఆ నరికిపారేసిన చెట్ల కొమ్మల వ్యర్థాలను తొలగించకుండా ఇండ్ల మద్యలోనే వదిలేసారు. దీంతో స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. చెట్ల కొమ్మలు, ఆకులు రోడ్డంతా పరుచుకుంటున్నాయి. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఇందిరానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నేతికార్ మహేశ్ అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను తొలగించాలనీ కోరుతున్నారు.



## వెంకటగిరిలో ఘనంగా ఎంగిలిపూలు బతుకమ్మ వేడుకలు

జూబ్లీహిల్స్ 21 సెప్టెంబర్( వాయిస్ టుడే, ) యూసఫ్ గూడా డివిజన్, వెంకటగిరిలో, వెంకటగిరి యూత్ అండ్ డెవలప్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఎంగిలిపూలు బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి ఈ వేడుకల్లో మహిళలు పెద్దలు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడి పాడారు.



## అన్నపూర్ణ దేవి అన్న సమర్పణ సొసైటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జూబ్లీహిల్స్, 21 సెప్టెంబర్ (వాయిస్ టుడే): రహమత్ నగర్ లోని శ్రీ అన్నపూర్ణ దేవి అన్న సమర్పణ సొసైటీ ఆధ్వర్యంలో అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం గత 3 సంవత్సరాల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు.. అమావాసం రోజున పొద్దున్న ఆల్పాహారం. మధ్యాహ్నం 1000 మందికి (21 ఐటమ్) తో ప్రజలకి భోజనం.. ఈ కార్యక్రమంలో ముఖ్యటిధులుగా మాగంటి సునీత స్థానిక కార్పొరేటర్ దేదిప్య రావు.. సొసైటీ మెంబర్స్.. టి కృష్ణమూర్తి గుప్తా.. ఏం శ్యామ్ రావు.. జి నటరాజ్ యాదవ్.. బి. ఆంజనేయులు యాదవ్.. బి నాగార్జున గుప్తా.. పి.వి సుబ్రహ్మణ్యం గుప్తా.. కే ప్రభు గుప్త.. జి సత్యనారాయణ గౌడ్.. . పి చందర్ గౌడ్. టి శ్రీనివాస్ ఏ సంతోష్ కుమార్..ఏం రాజు..రాజేంద్రకుమార్ గాంధీ.. సుభాష్ అగర్వాల్.. నరేష్.. జాయేన్. జి మౌలిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మళయాళీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ఓనం పండుగ సందర్భంగా మలయాళీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నవోదయ మలయాళీ కల్చరల్ అసోసియేషన్ కూకట్పల్లి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నైనా గార్డెన్స్ లో నిర్వహించిన ఓనం పండుగ వేడుకల్లో మాధవరం కృష్ణారావు స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్పల్లి గ్రామంలో సుమారు నలభై ఏళ్ల క్రితమే మలయాళీలు నివాసం ఉండేవారని వారు ఉండే ప్రాంతానికి కేరళ బస్తీ అనే పేరు వచ్చిందని తెలిపారు. కేరళ ప్రజలకు తెలంగాణ ప్రజలకు నడుమ ఎన్నో ఏళ్లుగా సోదరభావం కొనసాగుతుందని తెలిపారు. కూకట్పల్లి నియోజకవర్గంలో కూకట్ పల్లి, ఫతే నగర్, బోయింపల్లి తదితర ప్రాంతాల్లో మలయాళీలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారని వారందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ఏ చిన్న సమస్య వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. తాను 32 ఏళ్లుగా అయ్యప్ప దీక్ష తీసుకొని కేరళ లోని అయ్యప్ప స్వామి ఆలయానికి వెళ్లి వస్తుంటాననీ కేరళ రాష్ట్రం భక్తి భావానికి నిలయమని కొనియాడారు. అనంతరం ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ తరపున మాధవరం కృష్ణారావును సత్కరించారు. కార్యక్రమలో మలయాళీ అసోసియేషన్ ప్రతినిధులు సురేంద్రన్, బాబు తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువతి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకల్లో పాల్గొన్నారు.

## ప్రకృతి ప్రసాదించే పూల పండుగను గౌరమ్మను అత్యంత భక్తితో కొలిచే బతుకమ్మ సంబరాలు



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే బతుకమ్మ పండగ అని జలగం నవ్య శ్రీ అన్నారు. ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవ్య శ్రీ మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి తెలంగాణ రాష్ట్రంలో సంతోషంగా జరుపుకుంటారని అన్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ నుంచి మొదలై చివరి రోజు సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో రాష్ట్రమంత పండుగల జరుపుకుంటారని తెలిపారు.

## మూడు రోజుల పసికందు మృతదేహం లభ్యం

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): అప్పుడే పుట్టిన శిశువుల మృతదేహాలు వివిధ ప్రాంతాల్లో తరచుగా లభ్యం అవుతూ ఉంటాయి, వీటిలో కొన్ని చెత్త కుప్పలలో, రోడ్డు ప్రక్కన, మరికొన్ని కాలువలు, వాగులలో పడవేయబడి ఉంటాయి. వీటిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతారు. తాజాగా ఇలాంటి సంఘటన శేరిలింగంపల్లి నియోజకవర్గం, మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రేమ్ నగర్, బి బ్లాక్ లో చోటుచేసుకుంది. మియాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ.మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 20న డయల్ 100 ద్వారా డ్యూటీలో ఉన్న పెట్రోలింగ్ మొబైల్ ఇంచార్జ్ చెన్నయ్య గౌడ్ మరియు డ్రైవర్ శ్రీకాంత్ లకు, ప్రేమనగర్ బి బ్లాక్ లోనీ రోడ్డు ప్రక్కన ప్లాస్టిక్ కవర్లో శిశువును చుట్టి వదిలి వెళ్లారని సమాచారం అందుకున్నారు. సమాచారం ఆధారంగా సంఘటన స్థలానికి చేరుకున్న మియాపూర్ పెట్రోలింగ్ టీమ్ వెళ్లి చూడగా రెండు, మూడు రోజుల్లో క్రితం పుట్టిన ఆడ శిశువు మృతదేహం ప్లాస్టిక్ కవర్లో చుట్టి గుర్తు తెలియని వ్యక్తులు రోడ్డు పక్కన వదిలి వెళ్ళినట్టుగా గుర్తించారు. ఈ మేరకు శిశువు మృతదేహాన్ని స్వాధీన పరుచుకొని, గాంధీ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇట్టి దారుణానికి పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు చేపడతామని మియాపూర్ పోలీసులు తెలిపారు.

## మియాపూర్ కనకదుర్గ, కాళిమాత ఆలయ విషయంలో కోర్టు కీలక ఆదేశాలు

### సందీప్ మహారాజ్ అతని అనుచరులు బండారి వినయ్, గుండె దయానంద్, కే.సంతోష్, కే.అర్చనలు పూజలు చేయరాదంటూ ఆర్డర్



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): మియాపూర్ డివిజన్ పరిధిలోని బస్ బాడీ వద్ద గల కనకదుర్గ కాళిమాత ఆలయాలో సందీప్ మహారాజ్ అనే వ్యక్తి అయన అనుచరులు అమావాస్య రోజు శాశత్రానికి విరుద్దంగా పూజలు నిర్వహించడం మరియు హుండీలో ని 1,30,800, ( లక్ష ముప్పై వేల ఎనిమిది వందల రూపాయలు ) వాడుకోవడం పై ఈనెల 3వ తేదీ రోజు కనకదుర్గ కాళిమాత ఆలయ అధ్యక్షులు రాచమళ్ళ కృష్ణ పటేల్ గౌడ్ %ూా. చీూ%.1537 /2025 ద్వారా కోర్టును ఆశ్రయించడంతో, సందీప్ మహారాజ్ మరియు అతని అనుచరులు ఆలయంలో పూజలు చేయరాదని కోర్టు ఆదేశాలు జరిచేయగా, కోర్టు ఆదేశాల పై సందీప్ మహారాజ్ %ూా.చీూ%. 1712 /2025 ద్వారా కోర్టును ఆశ్రయించగా సందీప్ మహారాజ్ వేసిన కేసు కొట్టివేస్తూ సందీప్ మరియు బి. వినయ్, జి. దయానంద్, కె. సంతోష్, కె. అర్చన ల పై కోర్టు ఇచ్చిన ఇంజక్షన్ కొనసాగుతుంది అని, కనకదుర్గ కాళిమాత ఆలయంలో ఎలాంటి పూజలు చేయరాదని, ఈనెల 19వ తారీకు నా ఆదేశాలు జారిచేయడం జరిగిందని అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేసారు.



## బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే/ యాదగిరి గుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీరామ్ నగర్, యాదగిరిపల్లి, వైకుంఠ ద్వారం, గుండ్ల పల్లి, గాంధీనగర్ పలు కాలనీలలో బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు.. అధిక సంఖ్యలో మహిళలు గౌరమ్మని పువ్వులతో పేర్చి ఒకే రంగు చీరలు కట్టుకొని ఉయ్యాల పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో గౌరమ్మ పాటలు పాడి అలరించారు.

# ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శంగా తీసుకోవాలి

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ ఆదర్శంగా తీసుకోవాలి అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్టలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించినారు. అఖిలభారత పద్మశాలి ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ నీ ఆదర్శంగా తీసుకోవాలిస్వాతంత్ర్య సమర యోధుడు,

నిరంకుశ నిజాం పీడను వదిలించుటకు నిప్పుకణికలా రగిలిన అవిశ్రాంత ఉద్యమ జ్వాలా జ్వలనుడు, తెలంగాణ విముక్తి కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా త్యజించిన త్యాగధనుడు, వంచిత బహుజన ఆత్మగౌరవ గొంతుక.. స్వాతంత్ర్యోద్యమ గీతిక,

మనందరికి స్ఫూర్తి ప్రదాత శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి అన్నారు.అన్న సత్రం ఉపాధ్యక్షులు చుంచు నాగభూషణం శ్రీధర్ కో%శీ%డ్లే కోశాధికారి బడుగు మల్లేష్ సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం పట్టణ సంఘం అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేష్ ,ధర్మకర్తలు భోగ పురుషోత్తం గుజ్జ నిర్మల కైరం కొండ మధు బొమ్మ సూర్యనారాయణ గారు పట్టణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఎర్రగుంట్ల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి మెరుగు మధుసూదన్ సహాయ కార్యదర్శి ఎక్కలదేవి భాస్కర్ మాజీ అధ్యక్షుడు ఎక్కాల దేవీ నరహరి కార్యవర్గ సభ్యులు మెరుగు అనిల్ సంతోష్ ,పాండురంగం, తదితరులు.





## హబ్సిగూడలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నాచారం (వాయిస్ టుడే): భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా బతుకమ్మ వేడుకలను హబ్సిగూడ కాకతీయ నగర్ లో ఆదివారం రాత్రి కాకతీయ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చిన్న బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకవైపు భారీగా కురుస్తున్న వాన కురుస్తున్న లెక్కచేయకుండా వర్షం లోనే పెద్ద ఎత్తున మహిళలు. బతుకమ్మలతో తరలివచ్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో పాటలు పాడుతూ ఆడుతూ సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ సంవత్సరానికి ఒకసారి వచ్చే బతుకమ్మ వేడుకలను ఎంజాయ్ చేయకుండా వర్షం తమను అడ్డుకోలేదన్నారు. వర్షం వచ్చినా సరే ఎంజాయ్ చేస్తామన్నారు. జోరు వానలో బతుకమ్మ పాటలకు స్టెప్పులు వేశారు. మహిళలంతా చిన్న పెద్ద తేడా లేకుండా ఆనందోత్సవాల మధ్య గడిపారు.



## నాచారంలో..

నాచారం (వాయిస్ టుడే): రాఘవేంద్రనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేస్ 3 ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నాచారం డివిజన్ రాఘవేంద్ర నగర్ కాలనీలో నిండు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ఎంగిలిపూల బతుకమ్మను చేసి ఆటపాటలతో సంబరాలు చేసుకుంటున్న కాలనీ మహిళలు, పిల్లలు. ఈ కార్యక్రమంలో పోతగాని విజయలక్ష్మి, రమ్య, పావని,లక్కీ, నిర్మల, స్వప్న, ఐషు, మిల్కీ, జాను తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ వేడుకలు ప్రతీక

### కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ. రాష్ట్రంలోనే అతిపెద్ద పండుగ దసరా సందర్భంగా కూకట్ పల్లిలో బతుకమ్మ సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. బతుకమ్మ ఉత్సవాలు మొత్తం తెలంగాణ రాష్ట్రంలో కంటే ఒకరోజు ముందుగానే ప్రారంభమయ్యేది. హైదరాబాద్ కూకట్ పల్లి

నియోజకవర్గం లోనే జరిగిన ఈ ఉత్సవాలకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, జైరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ మరియు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగాజరయ్యారు.ఉత్సవాలను తిలకించారు. ఈ నేపథ్యంలో మహిళలకు శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. బతుకమ్మను స్వయంగా ఆయన తన తలపై పెట్టుకుని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించేలా ఎల్బీ స్టేడియంలో పదివేల మందితో బతుకమ్మ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, మాధవరం శ్రీనివాసరావు, గూడెపునాగరాజు, రంగభాస్కర్ ,మేకల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు వ్యక్తిగత ఆరోగ్య భద్రత హార్డుల పంపిణీ

### పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 21(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీ భవాని శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బాలాజీ ఆహ్వానం మేరకు పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కార్యాలయం వద్ద హాజరై కార్మికులకు నూతన హెల్త్ (ఆరోగ్య భద్రత) కార్డ్స్ ను చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక జెండా ఎగరవేసి కార్మికులకు వ్యక్తి గత భద్రత మరియు తగిన జాగ్రత్తలు తీసుకుంటు భవనాలు నిర్మించాలని సూచనలు చేస్తూ వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ భవాని శ్రమ శక్తి భవన నిర్మాణం అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రెడ్డినీ మరియు ఇతర నాయకులను శాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణం కార్మిక అధ్యక్షుడు బాలాజీ, వ్యవస్థాపక అధ్యక్షుడు నాగప్ప, ప్రధాన కార్యదర్శి శ్రీను,డాకురి అక్కిరెడ్డి,మల్లేష్,గడ్డం సునీల్, నరసింహ, బుల్లెట్ రాజు, ఆగం రెడ్డి, చంద్రయ్య మరియు ఇతర నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం

**పూలవనంగా మారిన తెలంగాణా...**

**పల్లెలు, పట్టణాల్లో బతుకమ్మ సందడి...**



తొర్రూరు, సెప్టెంబర్ 21 వాయిస్ టుడే : బతుకమ్మ...బతుకమ్మ... ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో... ఆదివారం సాయంత్రం ఈ బతుకమ్మ పాటలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా బతుకమ్మ ఆటలు, పాటలతో మారుమోగాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా మహిళలు, ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ వారసత్వానికి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ కార్యక్రమంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభమయ్యాయి. మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయిన ఈ బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగుస్తాయి. తెలంగాణ ప్రాంతంలో మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం గత కొన్ని తరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు ప్రకృతిలో లభించే వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సుందరంగా అలంకరించారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రామాల్లోని దేవాలయాలు, పెద్ద చెరువుల వద్ద మహిళలలంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మలు చేత పట్టుకుని బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేశారు. బతుకమ్మ ఆటలు అనంతరం తాము అందంగా అలకరించి తీసుకువచ్చిన బతుకమ్మలను ఎంతో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం ఆనందోత్సాహాలతో ఇండ్లకు చేరుకున్నారు.



## సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ఆడబిడ్డలకు గౌరవం**

**టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి**

తొర్రూరు, సెప్టెంబర్ 21 వాయిస్ టుడే : బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు పత్రిక అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని నృత్యం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ బిడ్డల సంస్కృతి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు మహిళలు ఆనందోత్సవాలలో జరుపుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు మహిళలను దృష్టిలో పెట్టుకొని అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపు రెడ్డి, డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, శ్యాంసుందర్ రెడ్డి, నర్కూటి గజానంద్, సంధ్యారాణి భాస్కర్ రెడ్డి, దొంగరి శంకర్, కుషాల్, ముదసాని సురేష్, జలీల్,మనోహర్, వెలుగు మహేశ్వరి, అనిత, చిదిరాల రవి, మహేష్ యాదవ్, చంటి, భరత్, మధు, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## పూలను కొలిచే పండుగ - బతుకమ్మ

పెద్దవంగర, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే): ప్రపంచంలో పూలను దేవతగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మ. ఇది తెలంగాణ ఆడపడుచుల సాంప్రదాయం, ఆనందానికి ప్రతీక. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి, పాటలు పాడుతూ, ఆటలాడుతూ జరుపుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బతుకమ్మ పండుగలో ఆడపడుచులు పుట్టింటికి వెళ్లి పండుగ జరుపుకోవడం ఒక విశేషం. ఇటు పుట్టినిల్లు, అటు మెట్టినిల్లు సఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ పూలతో ప్రార్థనలు చేస్తారు. ప్రకృతి అందాన్ని ఆరాధిస్తూ, బంధాలను బలపరుస్తూ జరుపుకునే పండుగే.

## వేములవాడలో మహిళలకు కోలల పంపిణీ

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా /వేములవాడ: వేములవాడ పట్టణ భగవంతరావు నగర్ 26వ వార్డులో బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కోలల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మామిళ్ల లక్ష్మీరాజు మహిళలకు బతుకమ్మ పండుగ సందర్భంగా కోలలు అందజేశారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళల ఆనందోత్సాహాలకు ఇది వేదికవుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో వార్డు మహిళలు, నాయకులు అన్నం నరసయ్య, రాజేందర్, వెలిశాల శ్రీకాంత్, పంబ శ్రీకాంత్, గంగాధర్, వేణు, రాకేష్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# రాష్ట్రం అంతా సౌభాగ్యంగా ఉండాలి

**బతుకమ్మ పండుగతో సుఖశాంతులు పెంపొందాలి..**

**మహిళలు సంపదతో ఆర్థికంగా ఎదగాలి**

**బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం**

**బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి, పొంగులేటి, జూపల్లి, కొండా సురేఖ, సీతక్క, ఎంపీ, ఎమ్మెల్యేలు**

**బతుకమ్మ పాటలతో ఆకట్టుకున్న మంత్రులు సురేఖ, సీతక్క..**

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ప్రకృతిలో లభించే తీరొక్క పూలతో తొమ్మిది రోజులపాటు మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో గౌరమ్మను పూజిస్తారని, వారి పూజలు ఫలప్రదమై రాష్ట్రంతో పాటు ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం తెలంగాణ సంగీత అకాడమీ ఆధ్వర్యంలో కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య ప్రదర్శనతో పాటు, వేయి స్తంభాల గుడి వద్ద బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలతో కలిసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ పండుగను మహిళలు ఎంతో శ్రద్ధతో పూజలు నిర్వహిస్తారని, గౌరమ్మను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు అన్నారు. ఈ బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పలవంతం కావాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మహిళలంతా ఆర్థికంగా ఎదగడంతో పాటు శక్తివంతులుగా ఎదగాలని అన్నారు.

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవం మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ఆడపడుచులకు అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క స్వయంగా బతుకమ్మ పాటలు పాడుతూ కార్యక్రమంలో ఆకట్టుకున్నారు. అంతకుముందు హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళా క్షేత్రంలో కాకతీయ నృత్య నాటకోత్సవం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని తెలియజేస్తూ తెలంగాణ సంగీత, నాటక అకాడమీ ఛైర్ పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య నాటకాన్ని డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఇతర ప్రముఖులు తిలకించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరటగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఆడబిడ్డల పూల పండగ మన బతుకమ్మ

**పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించే వేడుక**

**ఆడబిడ్డలందరికీ "ఎంగిలిపూల బతుకమ్మ" శుభాకాంక్షలు**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

హనుమకొండ, వాయిస్ టుడే: బతుకమ్మ పండుగ ఆనందం, ఐక్యత, సంతోషం ప్రతి ఇంటికి నిండాలని, తెలంగాణ తల్లి కరుణ ప్రతి కుటుంబంపై కురవాలని మనసారా ప్రార్థిస్తున్నానని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు అన్నారు. ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని పలివేల్పుల గ్రామ పోచమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిళలతో కలిసి కోలాటాలు వేస్తూ బతుకమ్మ పాటలు పాడి ఆడి సాంస్కృతిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని తెలిపారు. మహిళలు ఆరాధనతో, ప్రకృతిని సజీవంగా నిలబెట్టే ఈ పూల పండగ మన అందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ ఆనందోత్సవం ప్రతి ఇంటిలో సుఖశాంతులు, ఐక్యతను నింపాలని కోరుకుంటున్నానని అన్నారు. పూలను పూజించి, ప్రకృతిని ఆరాధించే తెలంగాణ ఆడబిడ్డల పూల పండగ మన బతుకమ్మ వేడుక. ఈ పండుగలో ప్రకృతి సౌందర్యం, మాతృత్వం, సాంస్కృతిక సంప్రదాయాలు సమ్మిళితం అవుతాయన్నారు. తెలంగాణ ఆడబిడ్డల సృజనాత్మకత, ఐక్యత, భక్తి భావన బతుకమ్మలో ప్రతిబింబిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎమ్మెల్యే నాగరాజు 'ఎంగిలిపూల బతుకమ్మ' శుభాకాంక్షలు తెలియజేశారు. మన సంస్కృతి, మన సంప్రదాయం ఎప్పటికీ నిలిచేలా ఈ వేడుకలు తరతరాలకు అందాలని కోరుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఎనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ రైతు రాజు, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్, పోలేపల్లి బుచ్చిరెడ్డి, బిజిలి సంపత్, బైరిలింగమూర్తి, యూత్ కాంగ్రేస్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ

**అధికారిక పండుగగా బతుకమ్మను నిర్వహించిన ఘనత కేసీఆర్‌దే..**

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ ఆడబిడ్డలకు ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం డబ్బాల్లోని హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతితో మమేకమైన ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని తెలిపారు. కేవలం తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. తెలంగాణ అధికారిక పండుగగా బతుకమ్మను నిర్వహించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, నాయకులు కేశోజు ప్రణయ్, ఆర్కే నరేంద్ర, తక్కెళ్ళపల్లి వినీల్ రావు, పైడిపాల అశోక్, కందికొండ వేణుగోపాల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మను పేర్చి... భక్తితో కొల్చిన దాస్యం సతీమణి



హనుమకొండ: తెలంగాణ సంస్కృతి సంప్రదాయానికి ప్రతీకైనా బతుకమ్మ పండగ సందర్భంగా ఆదివారం వడ్డేపల్లి నివాసంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి మరియు ఆయన కూతురు ఎంగిలిపూల బతుకమ్మను పేర్చి భక్తితో పూజించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళల ఆరాధ్యదైవం బతుకమ్మలో ప్రత్యక్షంగా చూసుకుంటామని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోని ప్రైవేట్ పాఠశాల

తొర్రూరు, సెప్టెంబర్ 21 వాయిస్ టుడే : తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని బీరప్పనగర్ ఉన్న నలంద పాఠశాల ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకోకుండా సెలవు రోజుల్లో కూడా తరగతులు నిర్వహించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలలో ఆదివారం నుండి దసరా సెలవులు ప్రకటించినప్పటికీ విద్యార్థులకు సైన్స్ క్లాసులు నిర్వహిస్తున్నారు.ఇది తెలుసుకొన్న హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు మంగళపల్లి హుస్సేన్ పాఠశాలకు చేరుకొని యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు సెలవుల్లో తరగతులు నిర్వహించడం వల్ల పిల్లలు అధిక ఒత్తిడికి గురవుతున్న కొంతమంది విద్యార్థులు వారి హక్కులకు భంగం కలుగుతున్న తరుణంలో వారి కోసం స్పందించిన హ్యూమన్ రైట్స్ డివిజన్ కమిటీ వెంటనే సంఘటన స్థలానికి చేరి సంబంధిత ప్రిన్సిపాల్ ఎంఈఓ




బుచ్చయ్య తో విషయాన్ని చెప్పి విద్యార్థులను ఇంటికి పంపించడం జరిగింది. వాస్తవానికి విద్యార్థులపై అధిక భారాన్ని మోపుతున్నారని యాజమాన్య పై మండిపడ్డారు. డాక్టర్ మంగళ పెల్లి హుస్సేన్, విద్యార్థులకు బంధువులతో గడిపే సమయం లేదా టీచర్లకు పై అధికారులకు అసలు ఏం చెబుతున్నారు ఈ పరిస్థితి మీకు మీ పిల్లలకు ఎదురైతే మీరు ఏమి చేస్తారు అని సమాధానం మీరు చెప్పాలని అన్నారు. అధిక మార్కులు ర్యాంకులు కొట్టాలని అతి ఉత్సాహం చూపిస్తున్న యాజమాన్యాలు కనీసం పండగానే చూడకుండా నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇలాంటి తప్పులు మళ్ళీ జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు , అధిక క్లాసులు అధిక ఒత్తిడి ఎక్కువగా అయినప్పుడు కుటుంబ సభ్యులు తల్లిదండ్రుల మీద పిల్లలు విరుచుకుపడుతున్నారని మంగళ పెల్లి హుస్సేన్ అన్నారు, సైకాలజీ ప్రకారం కొంత స్వేచ్ఛ అవసరమని పిల్లలకు వినోదం, విజ్ఞానం, ఆట, పాట, పండుగ, అవసరమని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. డివిజన్ ప్రెసిడెంట్ పల్లెల్లో రమేష్, మండల ప్రెసిడెంట్ కొండ్లె ఉమేష్, జాయింట్ సెక్రటరీ గంట్ల సతీష్, కమిటీ మెంబర్ నాల్లం శ్రీనివాస్,మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు గారవీర స్వామి, విద్యార్థులు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల కుటుంబాలకు ఉద్యోగ కల్పనలు కల్పించాలి

## కాజీపేట జనరల్ ఇనిస్టిట్యూట్‌కు కొత్త భవనం నిర్మించాలి

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన తెలంగాణ రైల్వే జేఏసీ నాయకులు



కాజీపేట, వాయిస్ టుడే: కాజీపేట రైల్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ (మల్టీపర్పస్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ) నిర్మాణంలో భూములు కోల్పోయిన అయోధ్య పురం గ్రామస్తులైన భూ నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగ కల్పనలు కల్పించాలని అయోధ్యపురం గ్రామ భూనిర్వాసితులు తెలంగాణ రైల్వే జేఏసీ ఆధ్వర్యంలో హనుమకొండ బిజెపి మాజీ అధ్యక్షురాలు రావు పద్మ సమక్షంలో భారతదేశ కేంద్ర గనులశాఖ మంత్రివర్యులు గంగవరపు కిషన్ రెడ్డిని హైదరాబాద్ రాజభవన్ రోడ్ లోని దిల్ ఖుషా గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ఉద్యోగ కల్పనలు కల్పించే విధంగా మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

అదేవిధంగా కాజీపేట రైల్వే పరంగా కాజీపేట రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని, కాజీపేట రైల్వే టౌన్ స్టేషన్ ను చర్లపల్లి కారిడారు స్థాయిలో నిర్మాణం చేయాలని, దాదాపు కాజీపేటలో 4వేల మంది రైల్వే కార్మికులు పనిచేస్తున్న వారి ఉల్లాసం కోసం కాజీపేట రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్ (క్లబ్) భవనం 139 సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగింది కావున దానికోసం ఒక కొత్త భవనం అన్ని అంగుళాలతో నిర్మాణం చేసి అందులోనే స్విమ్మింగ్ పూల్, పిల్లలకు స్కేటింగ్, ఆధునికరమైన జిమ్ మరియు అన్ని ఆటలకు సంబంధించిన విభాగాలతో నిర్మించే విధంగా సహాయ సహకారాలు అందించాలని మంత్రిని కోరారు. జేఏసీ నాయకుల కోరికమేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో చర్చించి ముందుగా రైల్వే ఉద్యోగుల కోసం అధునాతనమైన పద్ధతుల్లో రైల్వే క్లబ్ (ఇనిస్ట్యూట్) నిర్మాణం కోసం సహకరిస్తానని.. కాజీపేట డివిజన్ విషయంలో చర్చలు జరుగుతున్నాయని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ (RMU) ప్రారంభోత్సవ అనంతరం దశలవారీగా అభివృద్ధి చేస్తామని, కొంతకాలం తర్వాత డివిజన్ శుభవార్త కూడా తెలుపుతామని మంత్రి కిషన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, చైర్మన్ కొండ్ర నర్సింగరావు, వైస్ చైర్మన్ అనుమాల శ్రీనివాస్, కో కన్వీనర్ కేతిరి సాయిరాజ్, అయోధ్యపురం గ్రామస్తులు మాజీ సర్పంచ్ గాదం యాదగిరి, మాజీ %వీుజ% ఏసోబు, రాజయ్య, మల్లయ్య, ప్రదీప్, బిక్షపతి, ఎలగం వీరయ్య, కుమార్, కమల్, శ్రీనివాస్, కిరణ్, చిన్నరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దేవి అమ్మవారి శోభయాత్ర

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 21: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా దుర్గ దేవి ఆగమన్ కార్యక్రమాన్ని నిర్వహించారు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో యువ మిత్ర యూత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వీర నగర్ నుండి గ్రామంలోకి దాదాపు 20 కారులతో ర్యాలీ నిర్వహించి భక్తుల కోలాటాల మధ్య బతుకమ్మ ఆటల మధ్య ర్యాలీ నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు పూజలు అందుకొనున్న దుర్గాదేవిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధల తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు బతుకమ్మలు కోలాటాలు ఆడుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు వివిధ అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తుందని అన్నారు భక్తులు దుర్గ దేవి నీ దర్శించుకుని దేవి కృపకు పాత్రులు కాగలరని కోరారు.ం



## పిత్రు దేవతలకు పూజలు..... పెద్దలకు బియ్యం (పెత్తర మాస)

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 21) వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్లలో తెల్లవారుజామునే మార్కెట్లు, దేవస్థానాల వద్ద భారీగా ప్రజలు రద్దీతో ఉన్నారు. ఉదయం లేచి స్నానాలు ఆచరించి, పితృదేవతలకు బియ్యం, కూరగాయలు, పండ్లు, తాంబూలాల%శీ% తీసుకొని జంగమయ్య (పురోహితులు, పంతులు) వద్దకు వెళ్ళి ఆశీర్వాదం పొందుతున్నారు. తండ్రి, తాత, ముత్తాతలు, ఇతర పెద్దలను తలుచుకొని ఆరాధిస్తున్నారు. ఇలా చేస్తే పూర్వీకుల దీవెనలు ఉంటాయని నమ్మకం. పిత్తర మాస తో సిరిసిల్ల పట్టణం రద్దీగా మారింది.



## బతుకమ్మ ఘాట్‌ను పర్యాటక కేంద్రంగా చేయాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 21) వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల బతుకమ్మ ఘాట్ అనేది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఒక ముఖ్య ప్రదేశం. ఇక్కడ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. తెలంగాణలోనే అతి పెద్ద బతుకమ్మ ఘాట్లలో ఇది ఒకటి. సందర్శకులకు అనుకూలంగా అభివృద్ధి చేశారు. పిల్లలు కూడా ఆస్వాదించేలా , మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు చేశారు. ఇక్కడ నూతన రైతు బజార్ నేర్పించారు. మానేరు తీరంలో గంగమ్మ గుడి వద్దకు, చల్లటి వాతావరణం కోసం మహిళలు, పిల్లలు, యువకులు ఆటల కోసం, ఉదయం సాయంత్రం వాకింగ్ కోసం వస్తుంటారు. ఈ ప్రాంతంలో పార్కు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ ఘాట్ ను పర్యట కేంద్రంగా చేస్తామని అన్నారు. ఇప్పటివరకు అభివృద్ధి పనులు పూర్తి కాలేదు. ఈ ప్రభుత్వంలోనైనా బతుకమ్మ ఘాటును పర్యట కేంద్రంగా గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 21) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్ , నరసయ్య, బాలయ్య కాంగ్రెస్ నాయకులు,పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఘాట్ వద్ద మొదలైన బతుకమ్మ సంబరాలు

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 21) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని బతుకమ్మ ఘాట్ వద్ద మొదలైన తొలి రోజు ఎంగిలి పూల బతుకమ్మ పండుగ. ఈ పండుగ భాద్రపద మాసంలోని మహాలయ అమావాస్యతో మొదలైంది. మహిళలు వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి పాటలు పాడుతూ ఆటలు ఆడారు. ఈ బతుకమ్మ వేడుకలు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. మహిళలతో మానేరు తీరం వద్ద సందడిగా మారింది. పలు రాజకీయ పార్టీల మహిళ నాయకురాలు వేడుకల్లో పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబు అయిన కనక దుర్గ దేవి ఆలయం



రాయికల్ ( వాయిస్ టుడే): ఉత్తర తెలంగాణలో అత్యంత మహిమగల దేవాలయాలలో ఒకటైన మహితాపూర్ శ్రీగిరి పర్వతంపై కొలువుదీరిన శ్రీ కనక దుర్గ దేవి ఆలయం నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ముస్తాబైంది. నేటి నుండి 11 రోజులపాటు అమ్మవారు ప్రతిరోజు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమివ్వనున్నారు.నేడు శ్రీ బాల త్రిపురసుందరి దేవి అలంకరణలో దర్శనమీయనున్న అమ్మవారు,23న గాయత్రీ దేవి, 24న అన్నపూర్ణ దేవి, 25న కాత్యాయని దేవి, 26న మహాలక్ష్మి దేవి, 27న లలిత త్రిపురసుందరి దేవి, 28న మహా చండి దేవి, 29న సరస్వతి దేవి, 30న దుర్గ దేవి, అక్టోబర్ 1న మహిషాసురమర్దినీ దేవి, 2న రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమీయనున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిత్య కుంకుమార్చన, అభిషేకాలు, చండీ హోమం, సరస్వతి పూజ, బోనాలు వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. భక్తులు అమ్మవారి సన్నిధిలో ముడుపులు కట్టి కోర్కెలు తీర్చుకుంటారని,ఈ ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని దుర్గాదేవి కరుణాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



## పూలను పూజించే అతిపెద్ద పండుగ..

### నగరంలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు: ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ, వాయిస్ టుడే: బతుకమ్మ పండుగ మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక, ఆడబిడ్డల గౌరవానికి చిహ్నమని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి లతో కుటుంబ సామెతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు, యువత, కుటుంబాలు ఎంతో ఆనందంగా పాల్గొనడం ఈ పండుగ వైభవాన్ని మరింతగా పెంచుతోందని తెలిపారు. ప్రతి ఇంటిలో పూలతో నింపిన బతుకమ్మలు పండుగ సందడి నింపుతున్నాయని పేర్కొన్నారు. పూల పండుగ ద్వారా మనం ప్రకృతిని, సంస్కృతిని, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. బాలసముద్రంలోని ఏకాశీల పార్క్ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బతుకమ్మలు మరియు కోలాట బృందాలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా/వేములవాడ : దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ పట్టణంలో బతుకమ్మ సంబరాలు ప్రారంభమైనాయి అంటే నిజంగా ఎంతో ఉత్సాహకరమైన విషయం తెలంగాణలో మహిళలు ఎంతో ఆరాధనతో, శ్రద్ధతో జరుపుకునే బతుకమ్మ పండుగను వేములవాడలో కూడా సంప్రదాయబద్ధంగా, భక్తి శ్రద్ధలతో ప్రారంభించారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలు అలంకరించారు. జానపద గీతాలు పాడుతూ, ఆటపాటలతో వేదిక ఉత్సాహభరితంగా మారింది. వేములవాడలోని ప్రధాన దేవాలయాలు, వీధులు పూలతో అలంకరించబడ్డాయి. స్థానిక మహిళలు శుభాకాంక్షలు తెలిపారు. ఇక వచ్చే ఏడు రోజులపాటు వేములవాడలో పూలతో సజీవంగా బతుకమ్మ సంబరాలు కొనసాగుతాయి.



## ఘనంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి సెప్టెంబర్ 21: బోయినపల్లి మండల వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలు గునుగు పువ్వు, తంగేడు పువ్వు తదితర పూలను సేకరించి బతుకమ్మను పేర్చారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో ఆడి పాడి సందడి చేసి, అందరినీ అలరించారు. మహిళలు మండలంలోని పలు గ్రామాల్లో వాడవాడలా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ



సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్న విషయాన్ని గుర్తుచేశారు.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ పండుగలో ప్రతి రోజూ ప్రత్యేకమైన బతుకమ్మలు..ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయ బతుకమ్మ, చివరగా సద్దుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగ చేర్చడంతో పాటు మహిళలు గ్రామస్తులు చిన్నారులు ప్రతి ఒక్కరు కూడా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తారని అన్నారు.

## పండుగలకు ఊరెళ్తున్నారా జాగ్రత్త...

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే



రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 21) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పండగల సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే అన్నారు. సోషల్ మీడియాలో తమ లొకేషన్ , ప్రయాణ ప్రణాళికలు, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నారనే వివరాలను అప్లోడ్ చేయవద్దని కోరారు. గ్రామాల్లో, పట్టణాల్లో పోలీసులకు లేదా డయల్ 100కి సమాచారం అందించాలని సూచించారు.



## బతుకమ్మ వేడుకల్లో మంత్రి పొన్నం ప్రభాకర్

వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పలు వీధుల్లో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలతో మమేకమయ్యారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ తొమ్మిది రోజులు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటారని ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలందరూ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు అంతేకాకుండా హుస్నాబాద్ పట్టణంలోని అన్ని వీధుల్లో కలియతిరిగి బతుకమ్మ సంబరాలు ఎలా జరుగుతున్నాయో పరిశీలించారు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలుకొని వరకు ప్రతిరోజు జరిగే బతుకమ్మ వేడుకలలో ప్రజలకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట గ్రంథాలయ చైర్మన్ కేడ లింగమూర్తి కాంగ్రెస్ నాయకులు చిత్త రవీందర్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మరియు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు అన్ని వార్డులఇన్చార్జిలు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావుని కలిసిన మక్తల్ బిజెపి నాయకులు

మక్తల్ సెప్టెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు మక్తల్ మాజీ ఎంపీపీ శ్రీ కొండయ్య నాయకత్వంలో మక్తల్ నియోజకవతానికి సంబంధించిన ముఖ్య బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి కార్యాలయంలో నిన్న రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు గారు రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి శ్రీ గౌతమ్ రావు గారిని కలవడం కలవడం జరిగింది. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు సంస్థ , సంస్థాగత విషయాలు మరియు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించడం జరిగింది.మక్తల్ నియోజకవర్గం లో గతంలో చాలామంది ప్రజా ప్రతినిధులుగెలిచి ఉన్నారు. ఈసారి కూడా అంతకంటే ఎక్కువగా గెలవడానికి రాష్ట్ర పార్టీ పరంగా సహాయ సహకారాలు అందించాలని సరేనా సలహాలు సూచనలు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుని కోరడం జరిగింది.మక్తల్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ బలమైన పార్టీగా ఎదగడానికి ఎక్కువ మంది ప్రజాప్రతినిధులు గెలవడానికి అన్ని విధాల సహకరిస్తామని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు శ్రీ రామచంద్ర రావు గారు భరోసా ఇచ్చారు.



## పూసాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 21 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల పలు వార్డులలో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్నో రక రకాల పూలతో మొదటి రోజు తంగేడు, గునుగు, తామర, చామంతి పూలు, బంతిపూలు, సీత జడలు, తంగేడు పూలతో బతుకమ్మలు పేర్చి మహిళలు నూతన దుస్తులు ధరించి పిల్ల పాపలతో బతుకమ్మలు చేతపట్టుకుని బతుకమ్మలు ఒకచోట పెట్టి ఎంతో ఆనందంగా బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ కోలాటాలు ఆడుతూ ఎంతో సంతోషంగా నృత్యాలు చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ పండుగ, ఇది మహిళల ఐక్యమత్యానికి, కుటుంబ బంధాలకు పకృతితో మమేకమయ్యే సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని, సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## శ్రీ ఉమామహేశ్వరాలయంలో వైభవంగా మహాలయ అమావాస్య వేడుకలు

మక్తల్ , సెప్టెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి : మహాలయ అమావాస్య పర్వదినం సందర్భంగా మక్తల్ పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలిసిన శ్రీ ఉమామహేశ్వరాలయం లో అమావాస్య వేడుకలు వైభవంగా జరిగాయి.ఆదివారం మహాలయ అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు సిద్దరామయ్య స్వామి,మహేష్ స్వామి ఆధ్వర్యంలో తెల్లవారుజామున 4 గంటల నుండి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు .ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వారికి అభిషేకాలు చేయించి మొక్కలు చెల్లించుకున్నారు. అభిషేకం విశేష పూజలు అనంతరం స్వామివారికి విశేష అలంకరణ గావించారు .అలంకరణ అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు. తదుపరి మహా మంగళహారతి అనంతరం ఉందెకోడ్ రవికుమార్ ఉమాదేవి దంపతులు అన్నదాన కర్తలుగా వ్యవహరించి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బి.ఆంజనేయులు సూర్య ,చిన్న కృష్ణయ్య ,పోలేపల్లి అనంత కుమార్,వాకిటి అంజయ్య , నారాయణ రెడ్డి,జానమొల్ల పాపిరెడ్డి, నవీన్ , పి .నాగరాజు, బి అంబదాస్ రావుసివి.నాని ,వంశీ ,రవిబి.ఆంజనేయులు,గుడిగండ్ల నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీని తెలంగాణ జాతిపితగా గుర్తించాలి

**దశాబ్దాల పోరాటానికి ..నిలువెత్తు నిదర్శనం**

**తెలంగాణ ఉద్యమానికి నాంది పలికింది బాపూజీ యే**

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



రాయికల్( వాయిస్ టుడే): తెలంగాణ తొలి దశ ఉద్యమం నుండి పదవి కాంక్ష లేకుండా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన కొండ లక్ష్మణ్ బాపూజీ పోరాటాన్ని పాఠ్యాంశంలో చేర్చడంతో పాటు తెలంగాణ జాతిపితగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సూచించినట్లు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలకు విముక్తి దొరకాలంటే ప్రత్యేక రాష్ట్రం తప్ప మరో దారి లేదనుకున్న బాపూజీ తెలంగాణ ఉద్యమానికి నాంది పలికారన్నారు.తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీది కీలక పాత్ర అని తెలంగాణ గౌరవం దెబ్బతిన్న ప్రతిసారి ఆయన తన నిరసన స్వరం వినిపించారని తెలిపారు.90 ఏళ్ల వయస్సులో ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో దీక్ష చేశారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే తన ధ్యేయమని చెప్పి మాటకు కట్టుబడి చివరి నిమిషం వరకు చిత్తశుద్ధితో ఉద్యమించారని గుర్తు చేసారు.నిజం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం,చేనేత సహకార ఉద్యమం,1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం లాంటి నాలుగు రకాల ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండ లక్ష్మణ్ బాపూజీ అని ఉద్ఘాటించారు.అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవడంలో ప్రధాన పాత్ర పోషించింది కొండ లక్ష్మణ్ బాపూజీ అని వివరించారు.కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి ఆరంభంలో ఉద్యమానికి మద్దతుగా కేంద్ర కార్యాలయం ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ తన భవనాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు.బాపూజీ నికార్సైన గాంధీయవాది అని కాంగ్రెస్ రాజకీయాల్లో ఎదిగినప్పటికీ తెలంగాణ ఆకాంక్ష కోసం మంత్రి పదవిని లెక్క చేయలేదని నైజం స్టేట్ లో తెలంగాణ పద్మశాలి సంఘం స్థాపించి ఉద్యమించారని తెలిపారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న కొండా లక్ష్మణ్ బాపూజీ 1952 నాన్ ముల్కీ ఆధీన ఉద్యమంలో పోరాటం చేశారన్నారు. ప్రాంతమా.. పదవ అంటే.. ప్రాంతానికే తన ప్రాధాన్యమని చాటిచెప్పిన గొప్ప మహోన్నత వ్యక్తి అన్నారు. గాంధీజీ మాదిరిగా శాంతియుత పోరాటంలో తెలంగాణ బాపూజీ గా గుర్తింపు పొందారని అందుకే కొండా లక్ష్మణ్ బాపూజీ మూడు తరాల వారికి వారధిగా నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాయికల్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ రాజేశం,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్, కోశాధికారి ఆడెపు నర్సయ్య,యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్,పోపా సంఘం దాసరి రామస్వామి, మండల బాధ్యులు గాజేంగి అశోక్ , యువజన సంఘం ఉపాధ్యక్షులు సింగని సతీష్,ప్రధాన కార్యదర్శి ఆడెపు రాజీవ్,కోశాధికారి బొమ్మ కంటి నవీన్,మాజీ అధ్యక్షులు మ్యాకల కాంతారావు,ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,సంఘం సభ్యులు మ్యాకల రమేష్, వాసం దిలీప్,గుట్ట సత్యనారాయణ,భూమేశ్వర్,రాజేశం,మచ్చ శేఖర్ , లక్ష్మీనారాయణ, మధు,సింగని శ్యాం,మాచర్ల మారుతి,ఆనందం, అశోక్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి

చేవెళ్ల...సెప్టెంబర్ 21(వాయిస్ టుడే) మద్యానికి బానిసై ఉరివేసుకొని చనిపోన ఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.శంకర్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని అయ్యప్పరెడ్డి గూడెం కాలానికి చెందిన కమ్మరి దశరథ్ (38) గత కొంత కాలం నుండి మద్యానికి బానిసై, తాగటానికి డబ్బుల కోసం రోజు భార్యతో మరియు కుటుంబ సభ్యులతో గొడవపడేవాడు.. అదే క్రమంలో నిన్న రాత్రి 9 గం, బాగా తాగి ఇంటికి రావటంతో భార్య,పిల్లలు తాగావద్దు అని అడగటం వల్ల, అందరితో గోడవపడి, పక్క గదిలో తలుపులు వేసుకొని భార్య చీరతో ఉరి వేసుకొన్నాడు. వెంటనే కుటుంబ సభ్యులందరు వెళ్లి చూసే సరికి చనిపోయాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేపించి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## సాగర్ కృష్ణా నదిలో హైదరాబాద్ వాసి రాంబాబు గల్లంతు

**కృష్ణానదిలో గాలింపు చర్యలు చేపట్టిన పట్టణ ఎస్ఐ ముత్తయ్య**



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ కృష్ణా నదిలో హైదరాబాద్ వాసి దిరిసిర్ల రాంబాబు గల్లంతు అయినట్లు నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ ముత్తయ్య తెలిపారు,ఆదివారం నాగార్జునసాగర్ శివాలయం వీఐపీ పుష్కర ఘాటు వద్ద కృష్ణా నదిలో విషాద ఘటన చోటు చేసుకుంది,స్థానిక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ చింతల్ కు చెందిన దిరిసెల రాంబాబు,తండ్రి నరసింహారావు వయసు 45 సంవత్సరలు మైలాన్ ఫార్మా కంపెనీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆదివారం,తన భార్య సుహాసిని, తన ఇద్దరు కుమారులతో కలిసి సాగర్ సందర్శనకు వచ్చారు,ఉదయం సుమారు 11:00 గంటల సమయంలో శివాలయం వీఐపీ పుష్కర ఘాట్ వద్ద స్నానం చేసే క్రమంలో కృష్ణానదిలో నీటి ప్రవాహం ఉధృతంగా కొనసాగుతుండడంతో నీటి తాకిడికి గల్లంతయినట్లు తెలిపారు,ఈ మేరకు తన భార్య సుహాసిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కృష్ణా నదిలో స్థానిక మత్స్యకారుల పడవ సహాయంతో గాలింపు చర్యలు చేపట్టినట్టు వెల్లడించారు.ఈ సందర్భంగా ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ నాగార్జునసాగర్ జలాశయం 26 క్రస్ట్ గేట్ల ద్వారా భారీగా వరద ఉధృతి దిగువకు కొనసాగుతుండడం తో కృష్ణా నదిలో గాలింపు చర్యలకు కొంత ఆటంకం కల్పించిందని అన్నారు,కానీ స్థానిక మత్స్యకారులతో సాయంత్రం వరకు గాలింపు చర్యలు,చేపట్టం కానీ గల్లంతయిన వ్యక్తి ఆచూకీ లభించలేదని తెలిపారు,ఈ గాలింపు చర్యల్లో పోలీస్ సిబ్బంది,స్థానిక మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి సంతాప సభ

**అభిమానులు ఆత్మీయులు అందరూ హాజరు కావాలి: ఐలేని మల్లికార్జున్రెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి సెప్టెంబర్ 22 హుస్నాబాద్ ప్రతినిధి సిద్దిపేట జిల్లా: హుస్నాబాద్ నియోజకవర్గ రాజకీయ సీనియర్ నాయకులు కీ.శే కర్ర శ్రీహరి గారి సంతాప సభ మరియు అన్నదాన కార్యక్రమం.. తేది 22,09,2025 సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజా నాయకులు సీనియర్ రాజకీయ నాయకులు కీ, శే కర్ర శ్రీహరి అభిమానులు ఆత్మీయుల ఆధ్వర్యంలో సంతపసభ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ కార్యక్రమం లో కీ,శే కర్ర శ్రీహరి అభిమానులు ఆత్మీయులు అందరూ హాజరు కావాలని కోరుతున్నాము. అభినందనల తో అయిలేని మల్లికార్జున రెడ్డి ఎగ్గిడి ఐలయ్య అక్కు శ్రీనివాస్ మెదిని వెంకట్ స్వామి కురిమెల్లి శ్రీనివాస్ వెంకట్ నారాయణ బద్దిపడిగే రాజీ రెడ్డి మేకల వికాస్ యాదవ్ పాకాల శ్యామ్ సుందర్ కోమ్మర నర్సింహా రెడ్డి.



## నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదల

**జలాశయం నీటిమట్టం 587.60 అడుగుల**

**ఇన్ ఫ్లో 3,38,437 క్యూసెక్కులు**

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 21 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టు భారీగా కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది,ఆదివారం సాయంత్రానికి శ్రీశైలం ప్రాజెక్టు నుంచి 3,38,437 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతుండడంతో,సాగర్ ప్రాజెక్టు అధికారులు 26 రేడియల్ క్రస్ట్ గేట్లను విడుదల చేసి 2,84,316 క్యూసెక్కుల నీరు,విడుదల చేస్తున్నారు.

ఇందులో 14 గేట్లు ఐదు అడుగులు,12 పది అడుగుల ఎత్తు విడుదల చేశారు, జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు,కాగా ప్రస్తుత నీటిమట్టం587.60 అడుగులకు చేరుకుంది,ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.8626,టీఎంసీల నీరు నిల్వ ఉంది,సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 9,500,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 8,629,క్యూసెక్కులు,జలాశయం ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,292,క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2,400,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కుల నీరు దిగుబకు విడుదలవుతుంది,అదేవిధంగా ప్రాజెక్టు నుంచి అవుట్ ఫ్లో పూర్తిస్థాయిలో 3,38,437,క్యూసెక్కుల నీరు దిగువకు కొనసాగుతుంది.



## పోచమ్మ దేవాలయానికి ఆర్థిక సాయం అందజేసిన టిఆర్ఎస్ యువ నాయకులు మందడి సరోజిరెడ్డి

మహబూబ్నగర్ జిల్లా వాయిస్ టుడే ( సెప్టెంబర్ 21 ): మూసా పేట్ మండల్ సంకల్ మద్ది గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ దేవి ఆలయానికి తన వంతు సహాయంగా 30 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మందడి సరోజ్ రెడ్డి. అనంతరం సంకల మద్ది గ్రామ పోచమ్మ ఆలయ కమిటీ తరఫున మందడి సరోజ్ రెడ్డి నీ సన్మానించిన సంకల్ మద్ది గ్రామ యువకులు ఈ కార్యక్రమంలో చంద్రయ్య గౌడ్. కోట్ల రవి. పరిపూర్ణాచారి. రాఘవేందర్ గౌడ్. దాసరి వెంకటేష్. మహేందర్.నజీర్.నాగరాజు.శేఖర్. కూరమూర్తి. తదితరులు పాల్గొన్నారు.

## శిశువుకు జన్మనిచ్చిన బాలిక

**పలు మలుపులు తిరిగిన ఘటన**

ఖమ్మం వైద్యవిభాగం: ప్రైవేటు ఆసుపత్రిలో శిశు విక్రయం జరిగిందని ఫిర్యాదు రావటంతో విచారణకు వెళ్లిన అధికారులకు అసలు విషయం తెలిసింది. ఓ పదిహేడేళ్ల బాలిక ఆడశిశువుకు జన్మనిచ్చిందని గుర్తించారు. పలు మలుపులతో ఆలస్యంగా వెలుగుచూసిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఓ బాలిక ఖమ్మం నగరంలోని ప్రైవేటు క్లినిక్‌లో శుక్రవారం ఆడ శిశువుకు జన్మనిచ్చింది. బాలిక ఉన్న ఆసుపత్రిలో ఓ నర్సు సహాయంతో శిశు విక్రయానికి ప్రయత్నిస్తున్నారంటూ అపరిచిత వ్యక్తి వైద్యాధికారులకు అదే రోజు రాత్రి సమాచారం ఇచ్చారు. వైద్యారోగ్య శాఖ, బాలల సంరక్షణ విభాగం సిబ్బంది శనివారం ఆస్పత్రికి చేరుకొని రహస్య విచారణ చేపట్టారు. బాధితురాలు, ఆమె తల్లితో మాట్లాడారు. శిశు విక్రయం జరగలేదని, తల్లివద్దే పసికందు ఉందని డిప్యూటీ డీఎంహెచ్ఓ చందూనాయక్ నిర్ధారించారు. అయితే శిశువు తల్లి వయసు ఆసుపత్రిలో 18ఏళ్లుగా నమోదైనా అసలు వయసు 17ఏళ్ల 9 నెలలని పోలీసులు తమ విచారణలో తేల్చారు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు.. బాలిక గర్భం దాల్చటానికి కారణమైన 21ఏళ్ల అంజి అనే యువకునిపై ఆదివారం పోక్సో కేసు నమోదు చేసినట్టు ఖమ్మం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. కేసును బాధితురాలి నివాస పరిధిలోని స్టేషన్‌కు బదిలీ చేస్తామని వివరించారు. ఇదిలా ఉండగా తాను మేజర్‌ను అని, గతంలోనే వివాహం చేసుకున్నానని బాధితురాలు విచారణలో పోలీసులకు తెలిపింది. పోలీసులు మాత్రం పూర్తి స్థాయి విచారణ చేపట్టాకే పోక్సో కేసు నమోదు చేశామన్నారు.